క్లుప్తంగా

ఆలయ పునః నిర్మాణానికి విరాళం



విరాళం అందిస్తున్న పిడికిటి వెంకటేశ్వర్లు

కందుకూరు అర్బన్: పట్టణానికి చెందిన సూర్య బార్ అండ్ రెస్టారెంట్ అధినేత పిడికిటి వెంకటేశ్వర్లు తన మనవడు సుమిత్ ఆర్యన్ పుట్టనరోజు సందర్భంగా పిడికిటి సూర్యకుమార్, రష్మిత చేతులమీదుగా అంకమ్మతల్లి దేవాలయం పునః నిర్మాణానికి రూ 1,01,116 నగదును డీఎస్పీ కండే శ్రీనివాసరావు సమక్షంలో కమిటీ సభ్యులకు అందజేశారు. అదే విధంగా అమ్మవారి పాదాల చెంత బంగారు యంత్ర ప్రతిష్ఠకు పి. రాజేష్ చంద్ర ధర్మపత్ని లలిత, కుమార్తె నిషిరా రూ. 5,816, డాక్టర్ పిడికిటి లావణ్య రూ.5,816, పిడికిటి సామ్రాజ్యం రూ.5,816 అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, ఆవుల మాధవరావు పాల్గొన్నారు.

స్పీడ్ గన్‌తో ప్రమాదాల నివారణ



స్పీడ్ గన్‌తో పరీక్షిస్తున్న ఎస్సై ఖాదర్‌బాషా

టంగుటూరు: స్పీడ్ గన్‌తో ప్రమాదాలు నివారించవచ్చని ఎస్సై ఖాదర్‌బాషా సూచించారు. ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక టోల్ ప్లాజా వద్ద ఎస్సై ఖాదర్‌బాషా స్పీడ్‌గన్‌తో ఈ చలానాలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అతివేగంగా పోతున్న 100 వాహనాలకు రూ.40,400 జరిమానా విధించారు. వాహనం నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

కనిగిరి స్వర్గధామానికి విరాళం



పిడుగు పాపిరెడ్డి దంపతులను సన్మానిస్తున్న కమిటీ నాయకులు

కనిగిరి రూరల్: పట్టణంలోని గార్లపేట రోడ్డులో ఉన్న కనిగిరి స్వర్గధామం(హిందు శ్మశాన వాటిక) అభివృద్ధి పనులకు విశ్రాంత ఉపాధ్యాయుడు పిడుగు పాపిరెడ్డి, ఛాయాదేవి దంపతులు రూ.50వేల విరాళాన్ని ఆదివారం అందచేశారు. ఈ సందర్భంగా శ్మశానవాటిక కమిటీ అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం, కమిటీ సభ్యులు పిడుగు పాపిరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు ముత్యాల శ్రీనివాసులరెడ్డి, ఏసీ చెంచులు, మహేశ్వర్‌రెడ్డి, మాకినేని సాయిరాం పాల్గొన్నారు.

వినికిడి యంత్రం పంపిణీ



వినికిడి యంత్రం పంపిణీ చేస్తున్న నేతలు

టంగుటూరు: టంగుటూరు మండలం ఎం. నిడమానూరు గ్రామానికి చెందిన తిరమలశెట్టి వరమ్మ వినికిడి సమస్యతో బాధపడుతుంది. ఈ విషయాన్ని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబుకు తెలియజేయగా ఆయన చొరవతో అధికారులతో మాట్లాడి నాయకులు వాకా బాలకృష్ణారెడ్డి చేతుల మీదగా ఆదివారం వినికిడి యంత్రం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కాకుమాని సుబ్బారావు, మన్నం వెంకయ్య, వాకా కోటిరెడ్డి, వాకా కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల్లో ఉన్నత విద్యాభివృద్ధికే
జగనన్న విద్యాదీవెన

● నియోజకవర్గంలో 6,497 మంది విద్యార్థులకు రూ 4.57 కోట్లు అందజేత



విద్యార్థులకు నగదు చెక్కు అందజేస్తున్న ఏఎస్‌డబ్ల్యూఓ

కనిగిరి రూరల్: పేద వర్గాల్లో ఉన్నత విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఈ రాజేశ్వరమ్మ అన్నారు. స్థానిక జీసీఅండ్ వైపీఎస్ (ఎంఎస్‌ఎం) డిగ్రీ కళాశాలలో జగనన్న విద్యాదీవెన చెక్కు బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఎస్‌డబ్ల్యూఓ రాజేశ్వరమ్మ మాట్లాడుతూ ప్రతి పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతోనే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విద్యాదీవెనను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లోనే విద్యాదీవెన నగదును జమ చేస్తున్నట్లు చెప్పారు. జగనన్న విద్యాదీవెన పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అక్టోబర్–డిసెంబర్ 2022 త్రైమాసికానికి కనిగిరి నియోజకవర్గంలోని 39 కళాశాలల్లో విద్యార్థులకు నగదు జమ చేశారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 6,497 మంది విద్యార్థుల 5,819 మంది తల్లుల ఖాతాల్లో రూ.4,57,00,024 నిధులను జమ చేశారని వివరించారు. కార్యక్రమంలో జీసీఅండ్ వైపీఎస్(ఎంఎస్‌ఎం) కళాశాల ప్రిన్సిపాల్ ఏలూరి సుబ్బారావు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ఎస్ జయంతి, చంద్రకుమారి, కిరణ్‌రాజ్, ఏ వెంకటేశ్వర్లు, ఎస్వీకే శాస్త్రి, జి.సురేంద్ర, శ్యామ్యూల్, జే సుమన్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పరుగులు

● కనిగిరి మున్సిపాలిటిలో సుమారు రూ.7 కోట్లతో రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలు
● శరవేగంగా సాగుతున్న పనులు



కాశిరెడ్డి కాలనీలో నిర్మాణంలో ఉన్న ఏఐబీ స్కిం ట్యాంక్



టకారిపాలెంలో రూ 20లక్షలతో నిర్మాణం జరిగిన సీసీ రోడ్డు, డ్రైనేజీ కాలువ

కనిగిరి రూరల్: కనిగిరి మున్సిపాలిటీలో ప్రగతి పరుగులు పెడుతోంది. నూతన పాలకవర్గం రెండేళ్ల పాలనలో మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రధాన స్కీంలతో పాటు వివిధ గ్రాంట్లలో మంజూరైన సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వాటర్ పైప్‌లైన్ ఇతరాత్ర పనులు జరుగుతున్నాయి. ప్రధానంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ కృషితో పట్టణంలోని ఇంటింటికీ సాగర్ నల్లా అందించేందుకు ఏఐబీ స్కిం కింద రూ. 130 కోట్లు మంజూరు కావడంతో పనులకు శంకుస్థాపన చేశారు. కనిగిరి సమగ్ర మంచినీటి పథకానికి సంబంధించిన పనుల్లో భాగంగా శివారు ప్రాంతాల్లో పైప్‌లైన్ పనులు చురుగ్గా చేస్తున్నారు. పట్టణంలోని మూడు (కాశిరెడ్డి కాలనీ, ఇందిరా కాలనీ, కొత్తూరు వద్ద) ప్రధాన ట్యాంకుల నిర్మాణాల పనులు జరుగుతున్నాయి. అంతేగాకుండా పట్టణంలో రూ.15 కోట్లతో మురికి నీటి శుద్ధీకరణ ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. ఇవి కాకుండా 15వ ఆర్థిక సంఘ నిధులు, ఎస్ఎఫ్‌సీ గ్రాంట్‌లతో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల పనులు, వార్డుల్లో నూతన పైప్ లైన్ నిర్మాణ పనులు జరిగాయి. గడప గడపకు మన ప్రభుత్వం కింద కనిగిరిలోని వివిధ వార్డులకు సంబంధించి రూ. 1.20 కోట్లకు టెండర్లు పిలువగా ఇప్పటికే కొన్ని రోడ్లు, కాలువలు పూర్తి కాగా, కొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి.

రూ. 7 కోట్లతో అభివృద్ధి పనులు

పట్టణంలోని 20 వార్డుల్లో సుమారు రూ.7 కోట్లతో వివిధ గ్రాంట్ల కింద అభివృద్ధి పనులు జరిగాయి. రోడ్లు, డ్రైనేజీ కాలువల అభివృద్ధి పనులు జరిగినట్లు నివేదికలున్నాయి. 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.5 కోట్లతో 56 పనులు మంజూరు కాగా వాటిలో 15 రోడ్డు పనులు, 39 డ్రైనేజీ, వాటర్ పైప్‌లైన్ పనులు ఉన్నాయి. వాటిలో 25కు పైగా పనులు పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. ఎస్ఎఫ్‌సీ కింద రూ.కోటి పనులు మంజూరయ్యాయి. వాటిలో 5 రోడ్లు, 7 కాలువ నిర్మాణాలు దాదాపు అన్ని పనులు పూర్తయ్యాయి. ఇవి గాక రూ 1.80 కోట్లతో రెండు ప్రాథమిక అర్బన్ సబ్‌సెంటర్ నిర్మాణాలు జరుగుతున్నాయి. పట్టణంలోని 20 వార్డుల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పనులన్నీ పూర్తయితే ప్రధానంగా శివారు కాలనీల్లో రోడ్ల, డ్రైనేజీ కాలువ సమస్య తీరనుంది.

రేపు 125వ గంధ మహోత్సవం



ఒంగోలు బస్టాండ్‌లోని పాచ్ఛాహుస్సేనీ దర్గా

కనిగిరి రూరల్: చరిత్రకు సాక్ష్యంగా ఉన్న కనిగిరి ఒంగోలు బస్టాండ్‌లోని బాదుషా పాచ్ఛాహుస్సేని చిష్టివుల్ ఖాదరీ గంధ (ఉరుసు) మహోత్సవం మంగళవారం జరుగుతుందని దర్గా కమిటీ తెలిపారు. 125వ ఉరుసు పురస్కరించుకుని హాజరత్ సయ్యద్ బాదుషా పాచ్ఛాహుస్సేని చిష్టవుల్ ఖాదరీ (పెద్ద) దర్గాను సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. మంగళవారం ఉదయం నుంచి బుధవారం సాయంత్రం వరకు ఉరుసు కార్యక్రమాలు జరుగుతాయి. 21వ తేదీన మంగళవారం రాత్రి ఉరుసు సందర్భంగా సంగీత విభావరీ, జబర్దస్ కమెడియన్‌లతో హాస్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. 22న బుధవారం తెల్లవారుజామున హాజరత్ వారి గంధాన్ని మేళతాళాలతో పట్టణ పుర వీధుల్లో ఊరేగిస్తారు. తదనంతరం దర్గా వద్ద గంధం పంపిణీ చేస్తారని నిర్వాహక కమిటీ తెలిపారు. కుల, మత, వర్గాలకతీతంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

కనిగిరి రూరల్: ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన కార్పెంటర్లను ప్రభుత్వం ఆదుకోవాలని విశ్వబ్రహ్మణ సంఘ జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి కోరారు. ఆదివారం ఆయన అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించి మాట్లాడారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, అఖిలభారత వాసవీ సత్ర సముదాయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందచేశారు. అగ్ని ప్రమాదంలో కార్పెంటర్ షాపులు పూర్తిగా కాలి బూడదయ్యాయని, దీంతో సుమారు రూ.25 లక్షల వరకు నష్టం వాటిల్లి కార్పెంటర్లు వీధిన పడ్డారని వివరించారు. అగ్ని బాధితులకు సాయం అందేలా చర్యలు తీసుకుని ఆదుకోవాలని విన్నవించారు. కార్యక్రమంలో విశ్వబ్రహ్మణ కార్పొరేషన్ డైరక్టర్ గోనుగుంట రజినీ, బ్రహ్మేంద్ర కుమార్, రాష్ట్ర కార్యదర్శి పొన్నపల్లి బ్రహ్మనందం, జిల్లా గౌరవాధ్యక్షుడు పత్తిపాటి బాలబ్రహ్మాచారి, సుధాకర్, రవి, ప్రసాద్, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఆదిరెడ్డిని పరామర్శించిన నేతలు



రాజాల ఆదిరెడ్డిని పరామర్శిస్తున్న నాయకులు

పొన్నలూరు: మండలంలోని చెంచుపాలెం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి రాజాల ఆదిరెడ్డిని వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఆదివారం ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకుగా పనిచేసిన ఆదిరెడ్డి కొంతకాలంగా అనారోగ్యానికి గురై ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నారు.

దీంతో ఆదిరెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు కర్నా కోటిరెడ్డి, వరికూటి వెంకటరెడ్డి, వెన్నపూస శ్రీనివాసులరెడ్డి, తాడిబోయిన రమణయ్య తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ప్రాజెక్ట్ ఎంపిక



నాజర్‌వలి



అరటిగుజ్జుతో తయారు చేసిన బయోప్లాస్టిక్

బల్లికురవ: అరటి గుజ్జుతో ఆన్‌లైన్‌లో బయోప్లాస్టిక్ తయారీతో రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైయిర్ పోటీలకు మండలంలోని కొప్పరపాడు ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపికయ్యాడు. ఆదివారం విద్యార్థి షేక్ నాజర్ వలిని అభినందనలతో ముంచెత్తారు. పాఠశాలలో 10వ తరగతి చదువున్న నాజర్‌వలి ప్రయోగాలు ప్రాజెక్టుల తయారీపై ఉన్న మక్కువను గుర్తించిన సైన్స్ ఉపాధ్యాయులు జీ నాగేశ్వరరావు ప్రోత్సహించారు. ఇన్‌స్పైయిర్ మనక్ 2021–22 సంవత్సరానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి 15 ప్రాజెక్టులు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి బీ. రమేష్ ప్రకటించారు. 23, 24 తేదీల్లో కాకినాడ డీఈవో కార్యాలయంలో జరిగే ఆన్‌లైన్ ఎగ్జిబిషన్‌కు నాజర్‌వలి ప్రాజెక్టు ఎంపికై యింది. అక్కడ గెలుపొందితే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారని పాఠశాల హెచ్‌ఎం పీ. శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థిని హెచ్‌ఎంతోపాటు పీఎంసీ చైర్మన్ దమ్ము అంజయ్య, సభ్యులు గ్రామ సర్పంచ్ బందారు వెంకాయమ్మ గురవయ్య, స్థానికులు అభినందించిన వారిలో ఉన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

టంగుటూరు: గృహ సారథులు అర్హులందరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా చూడాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో బ్రాహ్మణకాక నాగేంద్రమ్మ గృహ సారథి నివాసంలో కాఫీ విత్ గృహసారథి కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వరికూటి అశోక్‌బాబు గృహ సారథి కుటుంబాన్ని సందర్శించి వారి స్థితిగతులను అడిగి తెలుసుకొని పార్టీకి సేవ చేయాలని, పార్టీ మీకు అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారికి నియమించిన 50 కుటుంబాలకి ఏ విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలో వివరించారు. కార్యక్రమంలో మండల సచివాలయ చింతపల్లి హరిబాబు, సీనియర్ నాయకులు బీనీడి ఉదయకుమార్, సర్పంచి బిళ్లా ఝాన్సీ, వైఎస్సార్ సీపీ టీఎఫ్ నాయకులు సూదనగుంట వెంకటస్వామి, గ్రామ కన్వీనర్ లింగారెడ్డి సురెంద్రరెడ్డి, బ్రాహ్మణకాక వేణు, బుర్లా భాస్కర్, వాకా కృష్ణారెడ్డి, వలివర్తి రాజు, మీసాల హరిబాబు, బ్రాహ్మణకాక శ్రీనివాసరావు, విశాలాక్షి, నూకతోటి రామదాసు, జాలరామయ్య సాంబయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.



ఆలకూరపాడులో కాఫీ విత్ గృహ సారథితో మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

నారాయణస్వామి ఆలయ చైర్మన్‌గా చిన ఆదినారాయణ



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఈఓ నారాయణరెడ్డి

సీఎస్‌పురం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్‌గా కొమ్మినేని చిన ఆదినారాయణ ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఆలయానికి తమ వంశానికి చెందిన వారే చైర్మన్‌లుగా ఉండాల్సి ఉందంటూ చిన ఆదినారాయణ హైకోర్టు నుంచి ఉత్తర్వులు తీసుకువచ్చారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆదేశాలతో ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి చిన ఆదినారాయణ చేత ఆదివారం ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఊసా వెంకటేశ్వర్లు

సీఎస్‌పురం: చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఊసా వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని ఉప్పలపాడులో ఆదివారం కూలీల కూలీల సమక్షంలో ఛలో డిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకుందాం అనే నినాదంతో ఏప్రిల్ 5 న ఛలో డిల్లీ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. కరోనా కారణంగా పూర్తి స్థాయిలో పని లేక కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూలీల సమస్యలు పరిష్కారం కావాలంటే ఉపాధి పథకానికి ఏడాదికి రూ.2 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికయిన చాకిచర్ల అంబేద్కర్ యువజన సంఘం

ఉలవపాడు: మండల పరిధిలోని చాకిచర్లలోని శ్రీశ్రీ నగర్‌లో అంబేడ్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుదర్శి హరికృష్ణ, ఉపాధ్యక్షుడుగా సుదర్శి మల్లికార్జున, ప్రధానకార్యదర్శిగా జూటూరి రాంబాబు, కోశాధికారిగా టి నవీన్, సహాయకార్యదర్శిగా సతీష్, ఈసీ మెంబర్లుగా ఏడుకొండలు, శివకృష్ణ, సిసింద్రీ, కొండలరావు, వంశీకృష్ణ, వెంకటరావు, నవీన్, సుబ్బారావు, శ్రీకాంత్, ప్రేమ్ చంద్, వెంకట సాయి, వెంకటతేజ, బాలకృష్ణ, శ్రీనాథ్‌లను ఎన్నుకున్నారు.

20, 21 తేదీల్లో ఆధార్ కేంద్రం ఏర్పాటు

వలేటివారిపాలెం: వలేటివారిపాలెం సచివాలయంలో ఈ నెల 20, 21 తేదీల్లో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ షేక్ రఫీక్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో 5 నుంచి 15 ఏళ్ల వారికి ఆధార్‌కార్డు జారీ చేయడం, ఆధార్‌కార్డులో చిరునామా, ఫొటో మార్పు, ఆధార్‌కార్డు ఫోన్ నంబర్ లింక్ చేయడం, వేలిముద్రలు అప్డేట్ వంటివి చేస్తామన్నారు. ప్రజలంతా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడు 3వ సచివాలయంలో ఈ నెల 20, 21 తేదీల్లో, తిరిగి 27,28,29 తేదీల్లో స్పెషల్ ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ చెంచమ్మ తెలిపారు. కొత్త ఆధార్‌లు, ఫొటో అప్‌డేషన్, చిన్న పిల్లలకు ఆధార్, మొబైల్ ఫోన్ లింక్ చేయడం, అడ్రస్ మార్పు, ఆధార్ అప్‌డేషన్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



నూతనంగా ప్రతిష్టించిన సీతారామ లక్ష్మణుల విగ్రహాలు

చీరాల టౌన్: మండలంలోని ఈపురుపాలెం సిండికేట్ వీవర్స్‌కాలనీలో సీతారాముల, లక్ష్మణ, ఆంజనేయ, వినాయక స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠామహోత్సవాలను ఆదివారం వైభవంగా నిర్వహించారు. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న విగ్రహ ప్రతిష్ఠామహోత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, యజ్ఞాల అనంతరం విగ్రహ ప్రతిష్ఠను అవ్వారి శివకళ్యాణ్‌శర్మ బృందం పండితుల మంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా జరిపించారు. విఘ్నేశ్వర పూజ, వాయు ప్రతిష్ఠ, తీర్థ స్వీకరణ, యజ్ఞసాయన, మహాభిషేకంతో నూతనంగా విగ్రహ ప్రతిష్ఠను వైభవంగా నిర్వహించారు. అలానే అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాలను సీతారామాంజనేయ స్వామి మందిర భక్త బృందం కమిటీ ప్రతినిధులు పర్యవేక్షించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి తిరునాళ్ల రేపు



మూసీవద్ద కొలువై ఉన్న ఆంజనేయస్వామి

పొదిలి రూరల్: మండలంలోని ఏలూరు మూసి బ్రిడ్జి వద్ద ఒంగోలు–కర్నూలు రహదారి వెంబడి కొలవైయున్న అభయాంజనేయ స్వామి, వరసిద్ధి వినాయక స్వామి వార్ల 13వ వార్షికోత్సవ తిరునాళ్ల మంగళవారం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు గోము ఆకుపూజ కార్యక్రమంతో మొదలై భక్తులు పొంగళ్లు చేసి నైవేద్యాలు పెట్టి మొక్కులు తీర్చుకుంటారు. అనంతరం ఉప్పలపాడు వాస్తవ్యులు ఉలవా గోపి అధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుతుంది. రాత్రికి ఏలూరు గ్రామస్థుల విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేశారు. ప్రభలపై పాటకచేరీ, కోలాటం, బ్రహ్మంగారి నాటకం ఉంటుందని కార్యనిర్వాహకుడు ధర్మవరపు ప్రసాద్ రెడ్డి తెలియజేశారు.